# గ్రామీణాభివృద్ధికి ఆరాటపడే నాయకుడు కేసీఆర్



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

- అభివృద్ధి చేసి ఓటడుగుతున్నా..
- బియ్యం దొంగకు ఓటేస్తే ముంచుతాడు
- కాంగ్రెస్ వస్తే బెదిరింపులే..
- భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

గణపురం, నవంబర్ 19 : గ్రామీణాభివృద్ధికి నిరంతరం పాడుపడే ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, భూపాలపల్లి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజ్ సారయ్య హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతితో ఎమ్మెల్యే గండ్రకు తిలకం దిద్ది, డప్పుచప్పుళ్లు, కోలాటంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. విజ్ఞతతో మీరు వేసిన ఓటు రాష్ట్ర భవిష్యత్తుపై ఆధారపడి ఉంటుందన్నారు. చాలామంది నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాకముందు విద్యుత్ ఎలా పోయేదో, ఇప్పుడు ఎలా ఉంటుందో చూడాలన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నాయకులకూ రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ వర్తించాయన్నారు. గురుకులాల్లో వారి పిల్లలు కూడా విద్యనభ్యసిస్తున్నారన్నారు. అడ్డదారిలో రేషన్ బియ్యం అమ్ముకొని, కాంట్రాక్టర్లను బెదిరింపులకు గురి చేస్తూ డబ్బులు వసూలు చేసే వారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. గుడి కట్టడంపై రాజకీయం చేసే గండ్ర సత్యనారాయణరావు దిగజారి ఆరోపణలు గుప్పిస్తున్నారన్నారు. గణపురం మండలంలో సాయిబాబా దేవాలయం నిర్మించి రూ. 10 లక్షలు అక్రమంగా తిన్న సంగతి ప్రజలకు తెలుసన్నారు. ఎమ్మెల్సీగా, రెండుసార్లు ఎమ్మెల్యేగా పని చేసినా కానీ ఏ ఒక్కరి దగ్గర రూపాయి తీసుకోకుండా నిజాయతీగా బతికానన్నారు. 10 ఏండ్ల సుపరిపాలనలో గతం కంటే 100 రెట్లు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. భూపాలపల్లిని జిల్లా కేంద్రం చేసి, 13 కుల సంఘాలకు భూములిచ్చానన్నారు. భూపాలపల్లి అభివృద్ధే ధ్యేయంగా పని చేసినా తనను మరోసారి గెలిపించాలని కోరారు.

### రూ. 20 కోట్లతో రామప్ప, గణపురం చెరువుల అభివృద్ధి

**ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి**

గణపురం మండలాన్ని జిల్లా కేంద్రానికి సమానంగా అభివృద్ధి చేశామని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. రైతుల కోసం రూ. 20 కోట్లతో రామప్ప, గణపురం చెరువులను కలిపామన్నారు. అలాగే అనేక వంతెనలు, చెరువు కట్టలు నిర్మించామన్నారు. గండ్ర వెంకటరమణారెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్ పీ లక్ష్మి నరసింహారావు, పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, సర్పంచ్‌లు దేవేందర్ గౌడ్, శశిరేఖా రాంచందారెడ్డి, నడిపెల్లి మధుసూదనరావు, రామంచ భద్రయ్య, ఎంపీటీసీలు శివశంకర్ గౌడ్, మంద అశోక్‌రెడ్డి, మారగాని సరస్వతీ శ్రీనివాస్, నాయకులు పోతర్ల అశోక్, తిరుపతి, గౌడ్, సాంబయ్య, చందర్, కుమారస్వామి, బైరగాని కుమార స్వామి, జన్నయ్య, బత్తిని శివశంకర్ గౌడ్, హఫీజ్, మేకల రజిత తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో సతీశ్‌రెడ్డి

## ఆదివాసులను ఆదుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

- రెడ్‌కో రాష్ట్ర చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన జగ్గన్నగూడెం వాసులు
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన సతీశ్‌రెడ్డి

ములుగురూరల్, నవంబర్19 : పోడు భూములకు పట్టాలు ఇచ్చి ఆదివాసీలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుందని రెడ్‌కో రాష్ట్ర చైర్మన్, మండల ఎన్నికల ఇన్‌చార్జి ఏరువ సతీశ్‌రెడ్డి అన్నారు. ములుగు మండలంలోని జగ్గన్నగూడెం గ్రామానికి చెందిన 100 మంది సతీశ్‌రెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీశ్‌రెడ్డి మాట్లాడుతూ పట్టాలు ఇవ్వడమే కాకుండా రైతు బంధు, రైతు బీమా, రుణమాఫీ చేసిన విషయం గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగ్గన్నగూడెం గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా మార్చడంతో పాటు బొగ్గులవాగు వంతెన నిర్మాణం, గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లను ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా సీతక్క తమ ఊరుకు చేసిందేమీ లేదని తెలిపారు. అందుకే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఐలయ్య, లక్ష్మీనారాయణ, సంతోష్, రాజు, గణేశ్, సురేశ్, చుక్కయ్య, నరేశ్, కల్యాణ్, శ్రావణ్, బబ్లూ, సన్నీ, స్వామి, శ్రీకాంత్, సారయ్య, శ్రీను, లక్ష్మి, నర్సు, నారాయణ, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



తాడిచర్లలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్‌తోనే సుపరిపాలన సాధ్యం

**దోపిడీ కాంగ్రెస్‌ను నమ్మొద్దు**

మల్హర్, నవంబర్19: బీఆర్ఎస్‌తోనే సుపరిపాలన సాధ్యం, కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఆదివారం తాడిచర్లలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ మండల నాయకులు రైతుల నష్ట పరిహారం, ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు, ఉపాధి హామీ సొమ్మును దోపిడీ చేశారని విమర్శించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. మండలంలోని తాడిచెర్లలో పుట్ట మధును గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ అసాధ్యమైన మ్యానిఫెస్టోను అధికార దాహంతో తయారు చేసుకుని ప్రజలను మోసం చేయడానికి ఓట్ల కోసం వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బూడిద సదానందం, సీనియర్ నాయకులు తాండ్ర మల్లేశ్, అన్నమనేని మధు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

చిట్యాల, నవంబర్ 19 : ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చల్లగరిగె గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ప్రచారంలో భాగంగా గ్రామంలో జడ్పీటీసీ గొర్రె సాగర్, నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సోమిడి భిక్షపతి, దూడపాక మహేందర్, సిరిపెల్లి రాజ్‌కుమార్, సిరిపెల్లి సంపత్‌కు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన అభివృద్ధి, నాయకత్వానికి మద్దతు తెలుపుతూ ఆయన గెలుపులో భాగస్వాములవుతామని చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, సర్పంచ్ కర్రె మంజులాఅశోక్‌రెడ్డి, నాయకులు కొత్తూరి రాజిరెడ్డి, ఏరుకొండ రాజేందర్, పెరుమాండ్ల రవీందర్, రమేశ్, ఐలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే..

- తెలంగాణ, కేసీఆర్‌ది పేగు బంధం
- రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అమ్ముతాడు..
- బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి..
- పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి
- కారు గుర్తుకే ఓటెయ్యాలని విస్తృత ప్రచారం



కృష్ణకాలనీ : భూపాలపల్లి రామప్ప కాలనీలో ప్రచారం చేస్తున్న గండ్ర జ్యోతి


కృష్ణకాలనీ, నవంబర్ 19 : కాంగ్రెస్ నాయకులకు ఓటేస్తే తెలంగాణలో కరెంట్ కష్టాలు వస్తాయని బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, కౌన్సిలర్ రజితా జుమ్ములాల్ ఆధ్వర్యంలో ఆదివారం గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం ప్రచారం చేశారు. వేశాలపల్లి, పెద్దకుంటపల్లిలో గండ్ర జ్యోతి ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడు టికెట్లను అభ్యర్థులకు అమ్ముకున్నట్లే... రాష్ట్రాన్ని అమ్ముతాడని విమర్శించారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారన్నారు. రాష్ట్రాన్ని ఊహించని స్థాయిలో అభివృద్ధి చేసి దేశానికి ఆదర్శంగా నిలిపారన్నారు. తెలంగాణ, సీఎం కేసీఆర్‌ది పేగు బంధమన్నారు. రేవంత్‌రెడ్డి 10 హెచ్‌పీ మోటర్ల గురించి మాట్లాడి వ్యవసాయంపై కాంగ్రెస్ ఎంత విషం గక్కుతుందో మరోసారి బయపడిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో రైతులు ఎంతో సంతోషంగా జీవిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ 11వ వార్డు అధ్యక్షుడు దుండ్ర కుమార్ యాదవ్, నాయకులు అజయ్ యాదవ్, పోలవేణి ప్రసాద్ యాదవ్, మోతే రాజు, బోయిని అనిల్ కుమార్, గుండవేన రాజ్ కుమార్, సంపత్, ప్రసాద్, ఉమ్మనవేని కుమార్, ఎన్ ప్రకాశ్, రాజేందర్, ఎం పద్మ, యూత్ అధ్యక్షుడు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### డబుల్ బెడ్‌రూమ్‌లు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే

గణపురం : సింగరేణి కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని గండ్ర జ్యోతి అన్నారు. భూపాలపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ ఆదివారం మండలంలోని కేటీకే- 8 ఇంక్లైన్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గండ్ర జ్యోతి ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినా అభివృద్ధి, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటేసి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి కార్మికులకు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి 994 డబుల్ బెడ్‌రూమ్‌లు ఇప్పించారన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా సీఎం కేసీఆర్ కార్మికులందరికీ లాభాల్లో 32 శాతం వాటా ఇచ్చామన్నారు. 12వేల కారుణ్య నియామకాలు, ఎస్టీలకు 665 బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసిన విషయం గుర్తు చేశారు. డిస్మిస్ కార్మికులకు సైతం తిరిగి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే తమ హక్కులను సాధించుకున్నా సింగరేణి కార్మికులు వచ్చే ఎన్నికల్లో పార్టీలకతీతంగా పని చేసి, కార్మికుల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న గండ్ర వెంకటరమణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, టీబీజీకేఎస్ బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, టీబీజీకేఎస్ నాయకులు మల్లారెడ్డి, కనకయ్య, రత్నం సమ్మిరెడ్డి, కే నర్సింగరావు, నాయకులు తిరుతమ్మ, స్వప్న, వాణి, శారద, పుష్ప, కమల పాల్గొన్నారు.

## కాటారం ఆశీర్వాద సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

మల్హర్, నవంబర్ 19 : కాటారంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరవుతున్న ప్రజా ఆశీర్వాద సభకు మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు బీఆర్ఎస్ మండల ఆధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే ఆభ్యర్థి పుట్ట మధు గెలుపు కోసం నిర్వహిస్తున్న సభకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లారు.



సభకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు